క్లుప్తంగా

సైన్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్

ముత్తుకూరు : సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పరీక్షల్లో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలను సొంతం చేసుకున్నారని అదానీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్‌లో మూడో తరగతి విద్యార్థి తీర్థంకర్‌రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించి రజత పతకం సాధించారన్నారు. అలాగే, నేషనల్ సైన్స్ ఒలింపియాడ్‌లో ఒకటో తరగతి విద్యార్థి అనన్య దేశ్‌ముఖ్ కాంస్య పతకం సాధించిందన్నారు. అలాగే, ఒకటో తరగతి విద్యార్థి దర్శిత్ కార్తికేయవర్మ జోనల్‌స్థాయిలో కాంస్య పతకం సాధించారన్నారు. 10 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, 24 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సాధించారని ప్రశంసించారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కొడవలూరు: కొడవలూరు గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల బరువు, ఎత్తు చూడడంతో పాటు రక్తపరీక్షలు నిర్వహించారు. రక్తశాతం తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. బరువు లేని పిల్లలకు విటమిన్ మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శేషుబాయి, సీహెచ్‌ఓ సోమశేఖర్, హెచ్‌ఏ షఫీఉద్దీన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థినులను పరీక్షిస్తున్న డాక్టర్ సుబ్బరాజు

మనుబోలు : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుబ్బరాజు అన్నారు. మనుబోలు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌డబ్ల్యూఓ మహేశ్వరి, సీహెచ్‌ఓ రాజయ్య, ఏఎన్ఎం సుభాషిణి, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఉన్నారు.

చిరస్మరణీయులు.. వైఎస్సార్

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి
- వాడవాడలా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం



బుచ్చిరెడ్డిపాళెం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రసన్న శనివారం భారీ పూలమాలలు చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతిగా నిలిచిన వైఎస్ రాజశేఖరరెడ్డిని గుర్తుచేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాల్లో కూడా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు, సిద్ధాంతాలను జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు చెర్లో సతీష్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మోర్ల మురళీ, కొడూరు మధుసూదన్‌రెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

కోవూరు : దివంగత వైఎస్సార్ జయంతిని కోవూరు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మైథిలీ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద భారీ కేక్‌ను ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పాలన స్వర్ణయుగమని అభివర్ణించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కవరగిరి శ్రీలత, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, పార్టీ నేతలు వెంకటరమణారెడ్డి, అనూప్‌రెడ్డి, చిరంజీవి, విజయకుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

- విడవలూరు మండలంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నేతలు కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, పూండ్ల అచ్యుత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేపట్టారు.
- **ఇందుకూరుపేట:** మండలంలోని ఆరోమైలు, ఇందుకూరుపేట, పల్లిపాడు, నిడిముసలి, ముదివర్తిపాళెం, కుడితిపాళెం, గంగపట్నం, కొరుటూరు, సోమరాజుపల్లి, కొమరిక, రావూరు, పున్నూరు, జగదేవిపేట తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. ఆరో మైలు సెంటర్‌లో ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందుకూరుపేటలో డీసీఎమ్మెస్ డైరెక్టర్ గునుపాటి సురేష్‌రెడ్డి, విజయ్‌కుమార్‌తో కలిసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ నేతలు గురజాల బుజ్జిబాబు, తిక్కవరపు సుధాకర్ రెడ్డి, పంబాల జనార్దన్‌రెడ్డి, వేణుంబాక మహీధర్ రెడ్డి, దండిగుంట ఫణీంద్రనాయుడు పాల్గొన్నారు.
- కొరుటూరులో షబ్బీర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. శ్రీనివాసులు, తిరుమలరావు పాల్గొన్నారు.

మరపురాని మహానేత

పొదలకూరు : మరపురాని మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నేతలు కొనియాడారు. వైఎస్సార్ జయంతి వేడుకలను పురస్కరించుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు పొదలకూరు సీహెచ్‌సీలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య, పార్టీ మండలాధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ చిట్టిమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీలు జి.శ్రీనివాసులు, ఎం.బాలకృష్ణారెడ్డి, నేతలు అంజాద్, పోలిరెడ్డి, సతీష్‌రెడ్డి, హేమంత్, వాసు, హరి పాల్గొన్నారు.

- మొగళ్లూరులో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ విజయలక్ష్మి, నేతలు శ్రీనివాసులురెడ్డి, చినగంగిరెడ్డి పాల్గొన్నారు.
- మరుపూరు ఆర్బీకేలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్ రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.
- మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ సంఘం అధ్యక్షుడు వూకోటి లక్ష్మీనారాయణ, పి.శంకరయ్య, ఎం.రాధాకృష్ణ, నేతలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, వేమయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజన్న రాజ్యం

ముత్తుకూరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ముత్తుకూరులోని ఆయన విగ్రహానికి పార్టీ శ్రేణులు శనివారం పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ బూదూరు లక్ష్మి తదితరులు భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎంపీటీసీ సభ్యులు షేక్.నవీద్, యల్లంగారి వెంకటేశ్వర్లు, నేతలు నడవడి ముత్యంగౌడ్, కె.లక్ష్మణ రెడ్డి, టి.రాజ పాల్గొన్నారు.

- మండలంలోని మామిడిపూడిలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలు, చిన్నపిల్లలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నేతలు పెమ్మారెడ్డి పద్మనాభరెడ్డి, సచివాలయ కన్వీనర్ గౌస్‌బాషా, శ్రీకాంత్, కోలాటం రామారావు, రాజారెడ్డి, ప్రసాద్, చంద్రశేఖర్, రహమద్‌బాషా పాల్గొన్నారు.
- **మనుబోలు :** దివంగత వైఎస్సార్ జయంతిని మనుబోలు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మనుబోలు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో పేదలకు ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ తదితర పథకాలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు. కార్యక్రమాల్లో పార్టీ నేతలు చిట్టమూరు అజయ్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, మహేంద్రవర్మ, ముంగర రవీంధర్‌రెడ్డి, కంచి మణి, గుంజి రమేష్, కిశోర్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, రవి, కోటేశ్వరగౌడ్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు.. రాజన్న

తోటపల్లిగూడూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదర్శప్రాయులని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ హయాంలో పేదలకు జరిగిన లబ్ధిని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చిరంజీవులగౌడ్, మండల సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, నేతలు గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి, ఈదూరు రామాచార్యులు, తిరుపతయ్య, ఎంబేటి సంధ్యారాణి, హరిబాబు, ప్రవీణ్‌కుమార్, మణి పాల్గొన్నారు.

- పొట్లపూడి గ్రామంలో చిల్లకూరు సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి జరిగింది. సర్పంచ్ చిల్లకూరు ప్రసూనమ్మ పాల్గొన్నారు.
- వరిగొండలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి అథారిటీ సభ్యుడు కోటా శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండుచోట్ల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. పార్టీ నేతలు విష్ణుమోహన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



వెంకటాచలం: వీఎస్‌యూలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ తదితరులు

వైఎస్సార్ సేవలు మరిచిపోలేనివి

వెంకటాచలం: దివంగత వైఎస్సార్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మర్చిపోలేనివని వీఎస్‌యూ వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వీసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన మంచి పనుల ద్వారా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేశారు. ఉన్నత విద్యారంగంలో జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం ఉండాలనే ఆశయంలో భాగంగానే విక్రమ సింహపురి యూనివర్సిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 52 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు వీసీ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం వెంకటాచలంలోని మానసిక వికలాంగుల కేంద్రానికి చేరుకుని చిన్నారులుకు పండ్లు, బిస్కెట్లు, బియాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్‌కుమార్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాచలం : మానసిక వికలాంగుల కేంద్రానికి బియ్యం పంపిణీ చేస్తున్న వీసీ

పలకల పంపిణీ

బుచ్చిరెడ్డిపాళెం: వైఎస్సార్ జయంతి వేడుకల్లో భాగంగా రేబాల పంచాయతీ నెహ్రూనగర్‌లో విద్యార్థులకు శనివారం రాత్రి పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యురాలు రమణమ్మ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నేతలు నాగసుబ్బారెడ్డి, భాగ్యమ్మ, శ్రీనివాసులు, దయాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మస్తానయ్య పాల్గొన్నారు.



ఇందుకూరుపేట మండల కేంద్రంలో..



పొదలకూరు : మొగళ్లూరులో..



పొదలకూరు : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



ముత్తుకూరు మండల కేంద్రంలో..



ముత్తుకూరు : మామిడిపూడిలో..



తోటపల్లిగూడూరు మండల కేంద్రంలో..



మనుబోలు: కేక్ కట్ చేస్తున్న నేతలు



బుచ్చిరెడ్డిపాళెం : పలకల అందజేత



ఇందుకూరుపేట: కుడితిపాళెంలో..



కోవూరు : మైథిలీ సెంటర్‌లో..



మనుబోలు మండల కేంద్రంలో..

ఇంటి వద్దకే ధ్రువీకరణ పత్రాలు



కొడవలూరు: సర్టిఫికెట్‌లను అందజేస్తున్న సర్పంచ్, ప్రజాప్రతినిధులు



తోటపల్లిగూడూరు : సురక్ష సర్వేను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు



పొదలకూరు : సర్టిఫికెట్లను అందజేస్తున్న అధికారులు

- ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

కొడవలూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్నట్లు ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని దామేగుంటలో శనివారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ రకాల సర్టిఫికెట్‌లను ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్ హరిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జ్యోతి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి లోను కాకుండా వివిధ రకాల సర్టిఫికెట్‌లను ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేషగిరి, డీఎల్‌డీఏ డైరెక్టర్ మందపల్లి మల్లికార్జున, నాయకులు మల్లికార్జున, పెంచలయ్య పాల్గొన్నారు.

వావింటపర్తిలో..

పొదలకూరు : మండలంలోని వావింటపర్తి సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈఓపీఆర్డీ నరసింహారెడ్డి ప్రత్యేకాధికారిగా వ్యవహరించి క్యాంపులో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 319 సర్వీసులను అందించినట్లు ఈఓపీఆర్డీ వెల్లడించారు. వావింటపర్తి, పులికల్లు సర్పంచ్‌లు నెట్టెం కృష్ణమనాయుడు, జి.వెంకటసుబ్బమ్మ, కన్వీనర్లు సరోజనమ్మ, సుబ్రహ్మణ్యం, మాల్యాద్రి పాల్గొన్నారు.

ఎంతో లబ్ధి

కోవూరు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పడుగుపాడు, ఇనమడుగు గ్రామాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా కొందరు సంక్షేమానికి దూరమయ్యారని, జగనన్న సురక్ష ద్వారా ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ప్రమీలమ్మ, మండల ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



కోవూరు : మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి

సమస్యల పరిష్కారమే లక్ష్యం

తోటపల్లిగూడూరు : ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొట్లపూడి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం శనివారం జరిగింది. ఈ ప్రక్రియను ఎంపీడీఓ హేమలతతో కలిసి సుధీర్‌రెడ్డి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, మండల సచివాలయ కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, సర్పంచ్ చిల్లకూరు ప్రసూనమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో సమస్యలకు పరిష్కారం

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని ఒకటో సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులకు ఎమ్మెల్యే ప్రసన్న చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఇంట్లో ఎవరికైనా కుల, ఆదాయ, ఆధార్ లింక్ వంటి వాటికోసం గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అయితే ప్రస్తుతం జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే వచ్చి సమస్యను నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరిగిన దాఖలాలు లేవని తెలియజేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.3.20 కోట్లతో బుచ్చి–జొన్నవాడ రోడ్డు, రూ.4 కోట్లతో నెల్లూరు–మైపాడు రోడ్డు, రూ.1.50 కోట్లతో కోవూరు– పల్లిపాళెం రోడ్డుకు నిధులు మంజూరైందని, త్వరలో టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం

బుచ్చిరెడ్డిపాళెంలోని నాలుగో వార్డు పరిధిలో నూతనంగా వేసిన సీసీరోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యను ప్రస్తుతం పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుస్మితారెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సుధీర్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితా, కౌన్సిలర్లు ప్రత్యూష, రహమత్, షకీలాబేగం, మల్లారెడ్డి, సత్యనారాయణ, యానాదిరెడ్డి, జయంతి, చీర్ల ప్రసాద్, అనంతలక్ష్మీ, శ్రీదేవి, ప్రమీలమ్మ, నేతలు అల్లాభక్షు, డాక్టర్ అల్లాభక్షు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, చిన్న అల్లాభక్షు, చాందిని, ప్రవల్లిక, విల్సన్ పాల్గొన్నారు.

ఇరువర్గాల దాడులు

- ఇద్దరికి తీవ్రగాయాలు

బుచ్చిరెడ్డిపాళెం: పాతకక్షల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడుల్లో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన లైలాహాల్ సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. బుచ్చిరెడ్డిపాళెంలోని ముస్లింలు, పాముల సామాజికవర్గం వారికి గతంలో పాతకక్షలు ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని లైలాహాల్ వద్ద పాముల సామాజిక వర్గం వారు ఉండగా ముస్లింలు దాడులు చేశారు. ఇందులో విజయ్, రాజశేఖర్ అనే ఇద్దరికి గాయాలు కాగా, బుచ్చిరెడ్డిపాళెంలోని సీహెచ్‌సీకి తరలించారు. వారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరప్రతాప్ తెలిపారు.

సచివాలయ రిజిస్ట్రేషన్లపై సమీక్ష

ఇందుకూరుపేట: గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌లపై మండలంలోని కొమరిక సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి ముత్యాలరాజు, జేసీ కూర్మనాథ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ సేవలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ తీరుతెన్నులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ముత్యాలరాజు మాట్లాడుతూ రీసర్వే జరిగిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్లను సచివాలయాల్లో జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న సీఎం అదనపు కార్యదర్శి ముత్యాలరాజు, జేసీ కూర్మనాథ్